**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.29.04.2018.**

# వివిధ తరహా నేరాలకు పాల్పడే పాత నేరస్థుడు అరెస్ట్

***అతని వద్ద నుండి సుమారు రూ.4 లక్షలు విలువైన చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల మరియు పాత నేరస్థుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.29.04.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, ఆటోనగర్‌లో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న పాత నేరస్థుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో రాత్రి సమయాలలో విజయవాడలో, నందిగామ, మంగళగిరిలో తిరుగుతూ కాపలా లేని చోట పెట్టినటువంటి వాటర్ ట్యాంకర్‌లు, ట్రాక్టర్ ట్రక్కు, ఇనుప సువ్వలు మరియు కోదాడలో ఒక ఇంటిలో వృద్దురాలి మెడలోని బంగారు నాంతాడును దొంగిలించినట్లు వెల్లడి అయినది.

**నిందితుల వివరాలు:**

**1) తెలంగాణా రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, కోదాడ, నయాబాజార్‌కు చెందిన గుండపనేని సందీప్ (26)**

పై నిందితుడు కోదాడలో సొంతంగా రైస్‌మిల్లును నడుపుకునేవాడు చెడు వ్యసనాలకు మరియు జల్సాలకు అలవాటు పడి వాటిని తీర్చుకొను నిమిత్తం ఆ రైస్‌మిల్లును అమ్మివేసినాడు. కోదాడలో 2013లో తను ఉంటున్న ఇంట్లో అద్దెకు ఉండే వారి ఇంటిలో దొంగతనానికి పాల్పడినాడు అంతట అతనిపై కేసు నమోదు అవ్వడంతో ఆ కేసులో ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించినాడు. జైలు నుండి బయటకు వచ్చిన తరువాత తన వ్యసనాలు మరియు జల్సాలు తీర్చుకొనుటకు తనకు సంపాదన లేక పోవడంతో మరలా తన పాత నేర ప్రవృత్తిని మోదలు పెట్టి మరలా దొంగతనాలు చేయడం ప్రారంభించినాడు. ఈ క్రమంలో 1) 2017సంవత్సరంలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐరన్ యాడ్‌లో ఒక షాపుముందు ఉన్నటువంటి ఇనుప సువ్వలను రాత్రి సమయంలో దొంగిలించినాడు. 2) 2018వ సంవత్సరంలో అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దేవీనగర్, 8వ లైను రోడ్డులో డ్రైనేజ్ పనుల నిమిత్తం పెట్టినటువరిట కాంక్రీట్ మిక్చర్ లారీలోని డి.ఆర్.ఓ ప్రింటర్ మీటర్‌ను రాత్రి సమయంలో దొంగిలించినాడు. 3) మరలా 2018వ సంవత్సరంలో పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కానూరు డొంకరోడ్డులో పెట్టినటువంటి వాటర్ ట్యాంకర్‌ను రాత్రి సమయంలో దొంగిలించినాడు. 4) పై నేరాలతో పాటు కృష్ణాజిల్లా, నందిగామ పోలీస్‌స్టేషన్ పరిధిలో పాత బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి పౌంఢ్రీ వద్ద పెట్టినటువంటి ట్రాక్టరు యొక్క ట్రక్కుని దొంగిలించినాడు. 5) గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఊర్వశీ థియేటర్ ప్రక్కన గల ఖాళీస్థలంలో పెట్టిన వాటర్ ట్యాంకర్‌ను రాత్రి సమయంలో దొంగిలించినాడు. 6) 2017వ సంవత్సరంలో కోదాడ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఒక ఇంటిలో ప్రవేశించి వృద్ధురాలి మెడలోని నాంతాడును బలవంతంగా లాక్కుని పారిపోవడం జరిగింది. ఈ క్రమంలో పై నిందితుడిని అరెస్టుచేసి దొంగిలించిన చోరీసొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పై జరిగిన దొంగతనాలకు సంబంధించి ఆయా పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి ఈ కేసులను అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో సిసిఎస్ పోలీసులు ది.29.04.2018న విజయవాడ, ఆటోనగర్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నేరస్థుడు సందీప్‌ను అరెస్ట్ చేసి దొంగిలించిన రూ.4 లక్షలు విలువ గల చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --